శ్లో॥ బాల్యేఽ సౌ సకల కలాకలాపయుక్త
స్సప్రాణం సపది విజిత్య గంగరాజం
భంక్త్వా తచ్ఛివన సముద్రముత్కటం ద్రా
గావాసం వ్యతనుత నిర్ఝరం శివానామ్.

శ్లో॥ దుర్గం జిత్వాథసోఽసౌ పునయగిరినగం తత్ర రాహుత్తరాజం
బందీకృత్వాఽశు హృత్వా యుధి నగరవరే కొండవీడ్ కొండపల్ల్యో,
జీవగ్రాహం గృహీత్వా గజపతితనయం పొట్టునూర్పట్టణాగ్రే
విశ్వశ్లాఘ్య ప్రతాపో బిరుదయుత జయస్తంభముచ్చైర్న్యఖానీత్.

శ్లో॥ సోఽయం కృష్ణనరేశ్వరో గజపతిం జిత్వా తదీయ శ్రియా
సాకం తస్య సుతా ముదూహ్య యవనక్ష్మాపం సపాదం తతః
గొబ్బూరు స్థలవాసినం సరభసం జిత్వాను విద్రావ్యతం
హస్త్యశ్వాన్ సతదీయదుర్గ మతులం రాచూరు మాదత్తవాన్.
కృష్ణా ముత్తీర్య సోఽయం యవనజనపదం వహ్నిసాత్కృత్య సర్వాం
ఫేరోజాబాద సింబాద్యురునగర సమాఖ్యాని దుర్గాణి జిత్వా
భంక్త్వోచ్చైః పారశీకం కలుబరిగపురీం ద్రాక్ ససాదార్దమానః
కా (క్రా) న్తా (న్త్వా) వ్యాకృష్టగాన్ దోర్బలఘనమహిమా త్రీన్ సుర
త్రాణపుత్రాన్.

శ్లో॥ తస్య శ్రీ కృష్ణరాయస్య కృపా క్షీరాబ్ధి చంద్రమాః
లక్ష్మీనారాయణో నామ వర్ధతే సరసాగ్రణీః.

శ్లో॥ యో భారద్వాజ గోత్రే సముజని శ్రుతవాన్ కేశవామాత్య వర్యః
తద్దేవీ గౌరమాంబా తదమల జఠరే విఠ్ఠలార్యో వరేణ్యః
తద్భార్యా రుక్మిణీతి ప్రచురతరగుణా తత్సుధాపూరగర్భే
లక్ష్మీనారాయణోఽయం జయతి భువి యతస్సాన్యదపత్యం కులక్ష్మ్యాం.

శ్లో॥ సోఽయం శ్రీ లక్ష్మణార్యో భరతమత మతంగాది మార్గేణ సర్వాన్
కృత్వా వేలాన్ ప్రబంధాన్ బుధ జన కవి సంగీత విద్యాధికానాం
మౌళీ నాకంపయం స్తానివ దివి విబుధాన్ నారదః కిన్నరాదీన్
భూమౌ శ్రీ కృష్ణరాయ క్షితిపతి కృపయా వర్ధతే సర్వవన్ద్యః.

# విషయ సూచిక

## ప్రథమాశ్వాసము
### (మిత్ర భేదము)


| | పుట |
|---|---|
| అవతారిక ... ... | 1 |
| కథా ప్రారంభము ... ... | 8 |
| వర్ధమానుఁడు - సంజీవకము ... | 11 |
| పింగళకుఁడు-కరటక దమనకులు ... | 12 |
| శివశర్మ - ఆషాఢభూతి ... ... | 22 |
| తంతు వాయుఁడు ... ... | 23 |
| కాకి - పాము ... ... | 27 |
| ఎండ్రి - కొంగ ... ... | 28 |
| సింహము - కుందేలు ... ... | 29 |
| నల్లి - పేను ... ... | 33 |
| దమనకుఁడు - సంజీవకము, ... | 35 |
| ఒంటె - కాక జంబుక వ్యాఘ్రములు | 37 |
| కాకి - హంస ... ... | 41 |
| టిట్టిభ దంపతులు ... ... | 43 |
| తాఁబేలు - హంసలు ... ... | 44 |
| అనాగతవిధాత, ఉత్పన్నమతి భవిష్యమతి ... ... | 44 |
| వలిముఖుఁడు - సూచీముఖుఁడు ... | 49 |
| భిక్షువు - కిరాతుఁడు ... ... | 50 |
| ధర్మబుద్ధి - దుష్టబుద్ధి ... ... | 51 |
| కొంగలు - ముంగిస ... ... | 52 |
| ఇరువురు వైశ్య మిత్రులు ... ... | 54 |
| రాజ కీరము - గణిక ... ... | 57 |


## ద్వితీయాశ్వాసము
### (మిత్ర లాభము)


| | పుట |
|---|---|
| లఘుపతనకుఁడను వాయసము ... | 63 |
| చిత్రగీవుఁడను పావురము ... | 64 |
| హిరణ్యకుఁడను ఎలుక ... ... | 64 |
| లఘు పతనక - హిరణ్యకులు ... | 66 |
| మంథరుఁడను తాఁబేలు ... ... | 68 |
| ఇరువురు సన్న్యాసులు ... ... | 69 |
| ఎలుక - గజమిథునము ... ... | 70 |
| శాండిలి యను బ్రాహ్మణి ... ... | 71 |
| బోయ - నక్క ... ... | 72 |
| చిత్రాంగుఁడను లేఁడి ... ... | 75 |
| వ్యాధుఁడు - మిత్ర చతుష్టయము ... | 77 |


## తృతీయాశ్వాసము
### (సంధి విగ్రహము)


| | పుట |
|---|---|
| కాకోలూకములు ... ... | 81 |
| గార్దభము - చేని కాపరి ... | 86 |
| ఏనుఁగులు - కుందేలు ... ... | 87 |
| శశ కపింజలములు — ముసలి పిల్లి ... | 89 |
| ధూర్తులు - శ్రోత్రియుఁడు ... | 92 |
| వృద్ధ వణిక్కు - చోరుఁడు ... | 94 |
| చోరుఁడు - బ్రహ్మరాక్షసుఁడు ... | 95 |
| రథకారుఁడు - వాని భార్య ... | 97 |
| ముని - ఎలుక ... ... | 99 |
| పాము - కప్పలు ... ... | 102 |


## చతుర్థాశ్వాసము
### (లబ్ధనాశనము)


| | పుట |
|---|---|
| వానరము - మొసలి ... ... | 107 |
| నక్క - గార్దభము ... ... | 114 |
| విటుఁడు - వేశ్యమాత ... ... | 117 |
| బ్రాహ్మణుఁడు రాజు ... ... | 119 |


## పంచమాశ్వాసము
### (అసంప్రేక్ష్య కారకము)


| | పుట |
|---|---|
| బ్రాహ్మణుఁడు - ముంగిస ... | 122 |
| వైశ్యుఁడు - మంగలి ... ... | 123 |
| సితుఁడు - అసితుఁడు ... ... | 127 |
| గురు శిష్యులు ... ... | 128 |

బద్మగర్భాచ్యుతేశాభిధానంబులందాల్చి నానాజగద్రాజి, కుత్పత్తి రక్షాల
యంబాచరింపంగఁ ద్రైగుణ్యవృత్తిం బ్రవర్తింతు వాకొక్కచో మత్స్య
కూర్మాదిరూపమ్ములన్మించి లోకోపకారమ్ము గావింతు వంభోజ గర్భాం
డములో రోమకూపమ్ములో నుండ నత్యున్నత స్థూలదేహమ్ముచే నుందు, వే
కార్ణవంబైన వేళన్, వటోద్భూతపత్రమ్ముపై సూక్ష్మగాత్రమ్మునన్ శైశవ
క్రీడనర్తింతు వింద్రావనీ భృత్ఫణీంద్రాకృతిన్ నాకభూనాగలోకమ్ములన్
లీలఁబాలింతు వాకాశతేజోనిలాంభోవనీపంచభూతాత్మకత్వంబునన్
సర్వభూతాళి కాధారమై యుందు, వీరేడులోకంబులం గూర్మి శిక్షంబు
విఖ్యాతి [నం] తర్బహిర్వృత్తిఁ దేలింతు వభ్రచ్యుతాంభో లవంబాబు
పూరంబునుం జెంది పాథోనిధానంబులం జెందుచందమ్మునన్ సర్వతేజోవి
శేషంబులెల్లన్ భవద్విగ్రహం బందడిందున్ గజేంద్రాది సద్భక్తరక్షార్థమై
తావక స్ఫీతబాహాచతుష్కంబునన్ [illegible]లే పారుచుండన్
త్వదీయాంఘ్రికంజాత మందాకినీ నిర్మలోదంబులశ్రాంతమున్ ఘోరపాపోరు
పంకమ్ములం బాపు నీమాయ, గీర్వాణ ముఖ్యాఖిల ప్రాణిసంఘాతవారాశికిన్
వేలయై యుండు నంభోజ భూసంభవానందకారీ! మురారీ! భుజంగేంద్ర
తల్పా! సుధాకల్ప! వందారుకల్పా! నమస్తే నమస్తే నమస్తే నమః॥ 268

చం॥ అని వినుతించిన న్గరుణ నంబుజనాభుఁడు [వానితోఁడ] వా
హనమవు కేతనంబవరయన్ బ్రియభక్తుఁడ వీవు నాకు నీ
మనమున నున్న కోర్కులనుమానము మాను మెలుంగఁ జెప్పుమ
న్నను, ముదితాంతరంగుఁడయి నాథునితోఁ బ్రియమొప్ప నిట్లనున్. 269

వ॥ దేవా! మత్కుల సంభవుండగు టిట్టిభవరునండమ్ముల వహో
ద్రేకమ్మున సముద్రుండు నిష్కారణంబునఁ గైకొన్న వాఁడనిన నా భగవం
తుండు పర్జన్యు నానసంబాలోకించిన నతండు జగన్నాథు నాజ్ఞంజేసి నదీ
వల్లభుం గోపించిన జలాంతర్గతంబగు నండమ్ములు దెచ్చి పర్జన్యునికిచ్చె
నతండు భగవంతుని సమ్ముఖమ్మునం బెట్టిన నా సర్వేశ్వరుండు వినతాసుతున
కిచ్చె. నాపక్షిపతి టిట్టిభున కొప్పించె. నతండును పుత్రకళత్రమ్ములఁ గూడి
కొని విరోధివర్గంబు మట్టుపెట్టి సుఖంబుండె. నట్లుగావున శత్రువిక్రమం
బెఱింగియు వైరంబు దగదనిన విని సంజీవకుండు దమనకుం జూచి మృగ
ధూర్తా! మృగేంద్రుం డెవ్విధంబున నున్న సమరోద్యోగి యని తెలియ
వచ్చు ననిన నతండిట్లనియె, 270

